సాక్షి
చిత్తూరు

సోమవారం । 8 । మే । 2023



**గ్రామ స్వరాజ్యానికి శ్రీకారం**

రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థతో గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ఆవిష్కృతమైంది. - 8లో



**ప్రశాంతంగా నీట్ పరీక్షలు**

నీట్ ప్రవేశ పరీక్ష ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఆదివారం ప్రశాంతంగా జరిగింది. - 8లో

| | గరిష్ఠం | కనిష్ఠం |
|---|---|---|
| చిత్తూరు | 36 | 25 |
| తిరుపతి | 37 | 26 |
| తిరుమల | 32 | 22 |
| గూడూరు | 38 | 27 |
| నగరి | 37 | 26 |

## న్యూస్‌రీల్

### నేడు కాణిపాకంలో స్వర్ణ రథోత్సవం



**కాణిపాకం(యాదమరి):** కాణిపాకంలో సోమవారం సంకటహర చతుర్థిని పురస్కరించుకుని శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి స్వర్ణ రథోత్స వం జరుగుతుందని దేవస్థానం చైర్మన్ మోహ న్ రెడ్డి, ఈఓ వెంకటేశు తెలిపారు. భక్తుల సౌక ర్యార్థం సోమవారం ఉదయం, సాయంత్రం ఆలయంలో రెండు విడతలుగా సంకటహర చతుర్థి గణపతి వ్రతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సాయంత్రం స్వర్ణరథంపై స్వామివారు ఆలయ తిరుమాడ వీధుల్లో విహ రిస్తూ భక్తులను అనుగ్రహిస్తారని పేర్కొన్నా రు. వ్రతపూజల్లో, స్వర్ణ రథోత్సవంలో భక్తులు అశేషంగా పాల్గొనాలని కోరారు.

### మామిడి తోటలపై ఏనుగుల దాడి



ఏనుగుల దాడిలో నేలకొరిగిన మామిడి చెట్టు

**సదుం:** మండలంలోని మొరవపల్లె పంచాయతీ పరిధిలోని పంట పొలాలపై శనివారం రాత్రి ఏనుగులు దాడులు చేశాయి. బురకాయలబండ, సంద్రాల్ల తిప్ప ప్రాంతాల్లో మామిడి తోటల్లో కొమ్మలు విరిచేయడంతో పాటు, పంటకు నష్టం చేకూర్చినట్లు బాధిత రైతులు ఎర్రయ్య, శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం ఉదయం పంట పొలాల వద్దకు వెళ్లిన రైతులు ధ్వంసమైన పంటలను చూసి వాపోయారు. గంటావారిపల్లెలోనూ పంట పొలాలపై ఏనుగులు దాడి చేసిన ష్టపరిచినట్లు రైతులు తెలిపారు.

### శ్రీవారి దర్శనానికి 12 గంటలు

**తిరుమల:** తిరుమలలో రద్దీ ఓ మోస్తరుగా ఉంది. క్యూ కాంప్లెక్స్‌లో 10 కంపార్ట్‌మెంట్లు నిండాయి. శనివారం అర్ధరాత్రి వరకు 76,392 మంది స్వామివారిని దర్శించుకున్నారు. 36,248 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. స్వామి వారికి కానుకల రూపంలో హుండీలో రూ. 2.83 కోట్లు భక్తులు సమర్పించారు. టైం స్లాట్ టికెట్లు కలిగిన భక్తులకు సకాలంలో దర్శనం అవుతోంది. దర్శన టికెట్లు లేని భక్తులకు 12 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కలిగిన భక్తులు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

### 2 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

**చిత్తూరు కలెక్టరేట్ :** పదో తరగతిలో ఫెయిలైన విద్యార్థులకు జూన్ 2 నుంచి 10వ తేదీ వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నట్లు డీఈఓ విజయేంద్రరావు తెలిపారు. దీనికి సంబంధించిన టైం టేబుల్‌ను త్వరలోనే విద్యాశాఖ ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీకి హాజరవ్వాలనుకునే విద్యార్థులు రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ ఫలితాలకు ఎదురు చూడకుండా నిర్ణీత గడువులోపు ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈనెల 7నుంచి 17వ తేదీ వరకు లేట్ ఫీజు లేకుండా, 18 నుంచి 22వ తేదీ లోపు రూ.50 అదనంగా లేట్ ఫీజుతో కలిపి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

### 16న తిరుమలలో అఖండ పారాయణం

**తిరుమల:** హనుమజ్జయంతి ఉత్సవాల్లో భాగంగా మే 16వ తేదీ తిరుమల ధర్మగిరి వేద పాఠశాలలో సంపూర్ణ సుందరకాండ అఖండ పారాయణం నిర్వహించనున్నారు. ఉదయం 5.50 నుంచి రాత్రి 10.30 వరకు దాదాపు 16 గంటల పాటు 67 మంది ప్రముఖ పండితులు ఈ అఖండ పారాయణ యజ్ఞాన్ని కొనసాగిస్తారు. హనుమంతుడు సీతాన్వేషణ కోసం లంకకు వెళ్లి సీతమ్మ జాడ తెలుసుకుని శ్రీరామచంద్రునికి తెలియేజేసే పూర్తి ఘట్టంలోని సుమారు 2,900 శ్లోకాలను పండితులు పారాయణం చేస్తారు. తిరుమల ధర్మగిరి వేద విజ్ఞాన పీఠం, ఎస్వీ వేద విశ్వ విద్యాలయం, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, టీటీడీ వేదపండితులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది.

- రొంపిచెర్ల మండలం ఏపీ మోడల్ స్కూల్‌లో 47 మంది పరీక్షలు రాయగా..44 మంది ఉత్తీర్ణులయ్యారు. 96 శాతం ఉత్తీర్ణత సాధించి అదరగొట్టారు. జిల్లా వ్యాప్తంగా ఏడు మోడల్ స్కూళ్లలో 419 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 76.18 శాతం ఉత్తీర్ణత నమోదైంది.
- జిల్లా వ్యాప్తంగా రెసిడెన్షియల్ స్కూళ్ల నుంచి 114 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా.. 105 మంది పాసయ్యారు. 92.11 శాతం ఉత్తీర్ణత సాధించారు.
- విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ.. జగనన్న గోరుముద్ద, విద్యాకానుక, అమ్మఒడి, నాడునేడు, నాణ్యమైన బోధన ప్రభుత్వ పాఠశాలల్లో మంచి సత్ఫలితాలకు నిదర్శనమని విద్యావేత్తలు పేర్కొంటున్నారు.

పదో తరగతి ఫలితాల్లో సర్కార్ బడుల విద్యార్థులు సత్తా చాటారు. సర్కారు బడుల బలోపేతానికి, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు వైఎస్సార్ సీపీ సర్కార్ తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు ఈ ఫలితాలను తేటతెల్లం చేశాయి. రూ.లక్షల ఫీజులు కట్టకుండానే సర్కారు బడుల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో మెరిశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాలు సత్ఫలితాలనిస్తున్నాయని విద్యావేత్తలు స్పష్టం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా సర్కారు పాఠశాలల్లో చదివిన సాధారణ పిల్లల అసాధారణ ఫలితాలపై కథనం..




# ఆనందం పదింతలు

- పది ఫలితాల్లో ప్రభుత్వ బడులు, హాస్టల్ విద్యార్థుల మెరుపులు
- 11స్కూళ్లు, 4 బీసీ హాస్టళ్లలో శత శాతం ఫలితాలు
- పర్సంటేజీలో సర్కారు బడుల ముందంజ
- విద్యారంగంపై ప్రభుత్వ ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమంటున్న విద్యావేత్తలు

**చిత్తూరు కలెక్టరేట్ :** జిల్లా వ్యాప్తంగా 418 ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థులు పది పరీక్షల్లో మెరిశారు. మొత్తం 21,390 మంది పరీక్షలు రాయగా.. 14,873 మంది ఉత్తీర్ణులై శభాష్ అనిపించుకున్నారు. సర్కారు బడుల విద్యార్థులు ప్రైవేట్‌కు దీటుగా ఫలితాలు సాధించడం గొప్ప విషయమని విద్యావేత్తలు అంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు సాధారణ పరిజ్ఞానం కలిగిన పిల్లలు. వారి తల్లిదండ్రులు సైతం ఎక్కువగా నిరక్షరాస్యులు, నిరుపేదలు. అటువంటి విద్యార్థులను ఉపాధ్యాయులు మెరుగైన బోధనతో తీర్చిదిద్దారు. దీంతో సాధారణ విద్యార్థులు అసాధారణ ఫలితాలు సాధించారు. జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ చదువుకున్న పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. వసతి గృహాల్లో చదివిన 152 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఐరాల, సదుం, యాదమరి, చౌడేపల్లె, పుంగనూరు వసతి గృహాల్లో చదివిన విద్యార్థులు ఫస్ట్ డివిజన్‌లో మార్కులు సాధించారు. జిల్లా వ్యాప్తంగా 25 బీసీ హాస్టళ్లు ఉన్నాయి. ఇందులో 4 హాస్టళ్లలో 100 శాతం ఫలితాలు నమోదయ్యాయి. ఈ హాస్టళ్లలో చదువుకున్న 214 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇందులో బాలికలు 176 మంది ఉత్తీర్ణత సాధించగా 75.21 శాతం, బాలికలు 38 ఉత్తీర్ణులు కాగా 57.57 శాతం నమోదైంది. నగరి, కత్తెరపల్లె, గుడుపల్లె, చౌడేపల్లె బాలుర వసతి గృహాల్లో 100 శాతం ఫలితాలు నమోదయ్యాయి.

### ఫస్ట్ డివిజన్‌లో 9,932 మంది ఉత్తీర్ణత

జిల్లా వ్యాప్తంగా 14,873 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఫస్ట్‌క్లాస్‌లో 9,932 మంది, సెకండ్ క్లాస్ లో 3,336 మంది, థర్డ్ క్లాస్‌లో 1605 మంది పాసయ్యారు. జిల్లా వ్యాప్తంగా 31 మండలాల్లో 9,932 మంది ఫస్ట్‌క్లాస్ సాధించారు. వీరిలో 1,779 మంది చిత్తూరు మండలంలో చదివిన వారే. ఆ తర్వాత కుప్పం మండలంలో 806మంది, పలమనేరులో 674, పుంగనూరులో 656 మంది విద్యార్థులున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఎయిడెడ్ యాజమాన్యంలో ఒక స్కూలు, బీసీ వెల్ఫేర్‌లో ఒకటి, 9 జిల్లా పరిషత్ పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత నమోదైంది. పుంగనూరు మండలంలోని బాలికల జెడ్పీ హైస్కూల్‌లో చదివిన షాహిన్‌తాజ్, పెద్దపంజాణి మండలం రాజుపల్లె జెడ్పీ హైస్కూల్‌లో చదివిన వర్షి నీలమ్మ, బైరెడ్డిపల్లె మండలం కమ్మనపల్లె రెసిడెన్షియల్ స్కూల్‌లో చదివిన మాలతి, లక్ష్మీదేవి, సదుం జెడ్పీ హైస్కూల్‌లో చదివిన షాహిదా జిల్లా స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించారని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

### గురుకులాల్లో పలమనేరు టాప్



స్కూల్ ఫస్ట్ సాధించిన విద్యార్థినితో ప్రిన్సిపల్

**పలమనేరు:** పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో జిల్లాలోనే పలమనేరు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల అగ్రస్థానంలో నిలిచింది. ఈ పాఠశాలలో 76 మంది విద్యార్థినులు పరీక్షకు హాజరు కాగా, వారిలో 71మంది ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో 12 మంది విద్యార్థిను లు 500కు పైగా మార్కులను సాధించారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థినులను ప్రిన్సిపల్ పద్మజ,ఉపాధ్యాయులు అభినందించారు.

## భక్తజనసంద్రంగా బోయకొండ



విశేషాలంకరణలో అమ్మవారు

**చౌడేపల్లె:** కోర్కెలు తీర్చే ఆరాధ్య దైవంగా విరజిల్లుతున్న బోయకొండ గంగమ్మ ఆలయం ఆదివారం భక్తజన సంద్రంగా మారింది. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రద్దీ సాగింది. వేకువజామున శ్రీ గంగమ్మ అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజలు, అలంకరణలు జరిగాయి. ఉచిత దర్శనం, కుంకుమార్చన, ప్రత్యేక దర్శనం క్యూలు రద్దీగా మారాయి. సుమారు 40 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆదివారం, ఇంటర్, పదోతరగతి ఫలితాలు వెలువడడంతో అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో జనం తరలి వచ్చారు. కోర్కెలు తీరిన భక్తులు కుటుంబ సమేతంగా హాజరై మొక్కులు చెల్లించారు. భక్తులు త్వరితగతిన అమ్మవారి దర్శనం చేసుకునేలా ఆలయ ఈఓ చంద్రమౌళి చర్యలు తీసుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



ఆలయంలో భక్తుల రద్దీ

## సర్వభూపాల వాహనంపై వేదనారాయణస్వామి



సర్వభూపాల వాహనంపై విహరిస్తున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేదనారాయణస్వామి

**పిచ్చాటూరు:** నాగలాపురం శ్రీవేదనారాయణ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేదనారాయణ స్వామి సర్వభూపాల వాహనంపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారి నిత్యకైంకర్యాలను పూర్తి చేసిన అర్చకులు వేదనారాయణుడిని కల్పవృక్ష వాహనంపై ఆసీనులు చేశారు. అనంతరం నాగలాపురం పురవీధుల్లో కల్పవృక్ష వాహన సేవ భక్తుల గోవిందనామ స్మరణలు, కోలాట ప్రదర్శనల నడుమ వేడుకగా జరిగింది. మధ్యాహ్నం ఉత్సవమూ ర్తులకు స్నపన తిరుమంజనం వేదోక్తంగా జరిగింది. సాయంత్రం ఊయల సేవ నిర్వహించారు. వాహన మండపంలో సిద్ధంగా ఉన్న సర్వభూపాల వాహనంపై స్వామి, అమ్మవార్లను అర్చకులు ఆసీనులు చేయగా.. పరిచారికల సేవల నడుమ స్వామి తిరువీధుల్లో భక్తుల కర్పూర నీరాజనాలు అందుకుంటూ విహరించడం కనువిందు చేసింది. చివరగా నిజాలయానికి స్వామివారు చేరి ఏకాంతసేవలో పవళించారు. సోమవారం ఉదయం మోహినీ అవతారంలో స్వామివారు పురవీధుల్లో విహరిస్తారని, రాత్రి గరుడవాహన సేవ నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. బ్రహ్మోత్సవ ఏర్పాట్లను టీటీడీ ఏఈఓ మోహన్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, సిబ్బంది పర్యవేక్షించారు.

## నేత్రపర్వం.. కోనేటిరాయుని పుష్పార్చన



పుష్పార్చన చేస్తున్న వేద పండితులు



పుష్పయాగం తిలకిస్తున్న భక్తులు

**గంగవరం:** చామంతి.. గన్నేరు..మొగిలి.. సంపంగి..జాజి..రోజా.. తామర..మల్లి.. కనకాంబరాల వంటి పుష్పాలు, బిల్వం..తులసి తదితర పత్రాలతో శ్రీకోనేటి రాయునికి ఆదివారం పుష్పయాగం నేత్ర పర్వంగా జరిగింది. మండలంలోని కీలపట్లలో టీటీడీ అనుబంధంలో ఉన్న ప్రముఖ శ్రీకోనేటిరాయ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల చివరి రోజున వేదోక్తంగా నిర్వహించిన పుష్పార్చనను తిలకించి అశేష భక్తులు తన్మయత్వం చెందారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. శ్రీదేవి,భూదేవిసమేత కోనేటి రాయస్వామి ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటలకు ఆలయంలో పుష్పయాగం ప్రారంభమైంది. టీటీడీ వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ సుగంధ పరిమళ ద్రవ్యాలు, పుష్పాలతో కోనేటిరాయస్వామిని అర్చించి మహామంగళ హారతులు ఇచ్చారు. ఆలయంలో తెలిసీ తెలియక లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారని అర్చకులు తెలిపారు. పుష్పయాగం అనంతరం శ్రీస్వామి,అమ్మవార్లు ఆస్థాన మండపానికి చేరుకుని ప్రత్యేక పూజలు అందుకున్నారు. పుష్పయాగంతో 11 రోజుల వార్షిక బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమయ్యాయి.

## రంజింపజేసిన దుర్యోధన వధ



భీమ,దుర్యోధన పాత్రధారుల యుద్ధ సన్నివేశం (ఇన్‌సెట్) ప్రత్యేకాలంకరణలో అమ్మవారు

**వెదురుకుప్పం:** మండలంలోని మొరవ గ్రామంలో శ్రీద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయ మహాభారత ఉత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్యోధన వధ ఘట్టం అట్టహాసంగా జరిగింది. ఉదయం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. భాగవతారిణి రత్నకుమారి హరకథ గానం ఆకట్టుకుంది. మధ్యాహ్నం దుర్యోధన వధ ఘట్టాన్ని కళాకారులు రక్తికట్టించారు. ముందుగా గంగమడుగులో దాక్కొని ఉన్న దుర్యోధనుడిని భీమసేనుడు లాక్కొచ్చి చేసే యుద్ధ సన్నివేశం అలరించింది. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన దుర్యోధనుడి ప్రతిమ వద్ద సాగిన భీమ, దుర్యోధన వేషధారుల యద్ధ సన్నివేశాలు కట్టిపడేశాయి. కళాకారులు ఆలపించిన పద్యాలకు జనం వన్స్‌మోర్ పలికారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి విచ్చేసిన జనంతో ఆలయం వద్ద సందడి నెలకొంది. తదుపరి ధర్మరాజుల పట్టాభిషేకం జరిగింది. సాయంత్రం అగ్నిగుండ ప్రవేశాన్ని భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు కంకణదారులై ఉపవాసాలతో అగ్నిగుండ ప్రవేశం చేసి మొక్కులు తీర్చుకున్నారు. పది రోజులపాటు సాగిన ఉత్సవాలు అగ్నిగుండ ప్రవేశంతో పరిసమాప్త మయ్యాయి. ఆలయం వద్ద అన్నదానం చేశారు. ఉత్సవాలను నిర్వాహకులు బోడిరెడ్డి మోహన్‌రెడ్డి, తారక్‌రెడ్డి పర్యవేక్షించారు.

## మణిపూర్‌లో చిక్కుకున్న చిత్తూరు విద్యార్థులు

**చిత్తూరు కలెక్టరేట్(చిత్తూరు జిల్లా):** మణిపూర్‌లో వివిధ యూనివర్సిటీల్లో చదివేందుకు వెళ్లిన చిత్తూరు జిల్లాకు చెందిన ఆరుగురు అక్కడే చిక్కుకుపోయారు. ప్రస్తుతం అక్కడ హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్న నేపథ్యంలో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అక్కడ చిక్కుకున్న విద్యార్థుల వివరాలు ఆదివారం కలెక్టరేట్‌కు వచ్చాయి. ఆ వివరాల ప్రకారం చిత్తూరు జిల్లాకు చెందిన అర్చన, చరణ్‌తేజ, పురుషోత్తంరెడ్డి, పవన్‌కల్యాణ్, వర్షిత్, సుజిత్ అక్కడే ఉన్నట్లు సమాచారం అందింది. వీరిని క్షేమంగా రప్పించేందుకు యంత్రాంగం చర్యలు చేపడుతోంది.

## నేడు కలెక్టరేట్‌లో స్పందన

**చిత్తూరు కలెక్టరేట్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం సోమవారం కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు స్పందనలో సమస్యల వినతులను స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఆయా శాఖల అధికారులు కచ్చితంగా హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.

## పలు మండలాల్లో పిడుగుల వర్షం



వెదురుకుప్పం : మొరవలో కురుస్తున్న వర్షం

**వెదురుకుప్పం/పాలసముద్రం:** గంగాధరనెల్లూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. వెదురుకుప్పం, పెనుమూరు, పాలసముద్రం, శ్రీరంగరాజపురం, గంగాధరనెల్లూరు, కార్వేటినగరం మండలాల్లో రాత్రి 7.30 నుంచి 9 గంటల వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. బలమైన గాలులతో కూడిన వర్షం పడడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. కొన్ని చోట్ల పిడుగులు పడ్డాయి. వెదురుకుప్పం మండలంలో వర్షానికి వీధులు జలమయమయ్యాయి. అంతకు ముందు ఉక్కపోతతో ఉడికి పోయిన ప్రజలు వర్షంతో సేదతీరారు. ఎండలతీవ్రత నుంచి కాస్త ఉపశమనం లభించింది. పచ్చికాపల్లం, గొల్లపల్లె, పేట ప్రాంతాల్లో వరి పైరు నేలకొరిగింది. సుమారు గంటన్నరకు పైగా వర్షం పడింది. పంట పొలాల్లోకి నీరు చేరింది. చెరుకుపంటకు ఈ వర్షం ఉపకరిస్తుందని రైతులు తెలిపారు. అరటి తోటలకు కొంత నష్టం వాటిల్లింది.



## క్లుప్తంగా

### క్రికెట్ బెట్టింగ్.. ముగ్గురి అరెస్టు



యువకులకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ మద్దయ్య ఆచారి

చిత్తూరు అర్బన్: క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముగ్గురు యువకులను పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. నగరంలో పలుచోట్ల క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు డీఎస్పీ శ్రీనివాస మూర్తికి సమాచారం అందింది. వీటిపై నిఘా ఉంచాలని సీఐ మద్దయ్య ఆచారిని ఆయన ఆదేశించారు. ఆదివారం పోలీసులు పలు చోట్ల తనిఖీలు నిర్వహించగా.. టూ టౌన్ పరిధిలో బెట్టింగ్ నిర్వహిస్తున్న నవీద్, సాయికుమార్, సంతోష్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ.10 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. వీరితోపాటు పందేలు కాస్తున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. భవిష్యత్తు దష్ట్యా పిల్లల తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి ఐదుగురిని పంపించేశారు. ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ జరుగుతున్నట్లు తెలిస్తే ప్రజలు స్వచ్ఛందంగా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# గ్రామ స్వరాజ్యానికి శ్రీకారం



అవార్డులు అందుకున్న సర్పంచ్‌లు (ఫైల్)

- పంచాయతీరాజ్ చట్టం వచ్చి 30 ఏళ్లు
- జిల్లా స్థాయిలో 31 అవార్డులు
- మండల స్థాయిలో 837 అవార్డులు

చిత్తూరు కార్పొరేషన్: పట్టణాలకు పల్లెలు పునాదులు. ఆ పునాదులు స్థిరంగా ఉంటేనే గ్రామ స్వరాజ్యం సుసాధ్యమవుతుంది. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి గ్రామ స్వరాజ్యానికి శ్రీకారం చుట్టింది. గతంలో పల్లెలో కనీస వసతుల్లేక అవస్థలు పడేవారు. నేడు సచివాలయ వ్యవస్థ ద్వారా ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కారం అవుతున్నాయి. గ్రామస్తుల్లో పాలన పట్ల అవగాహన పెరగడంతో గతంలో కంటే పన్నుల వసూళ్లు పురోగతి సాధించాయి.

**రాజ్యాంగ హోదా**

ప్రభుత్వ పాలనలో స్థానిక సంస్థలకు చోటు కల్పిస్తూ రాష్ట్రపతి ఆమోదంతో అమల్లోకి వచ్చిన 73వ రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా ప్రతి ఏటా ఏప్రిల్ 24న జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంగా జరుపుకొంటున్నారు. దీని ద్వారానే గ్రామ పంచాయతీలు, గ్రామ సభలకు రాజ్యాంగ హోదా కల్పించింది. గ్రామ, వార్డు సచివాలయాల స్థాపన ద్వారా ప్రజలకు స్థానిక పాలన అందిస్తూ, ప్రభుత్వ సేవలన్నింటినీ ఇంటి ముంగిటకే తెచ్చారు. క్రమంగా సుస్థిరమైన అభివృద్ధి పథంలో పయనిస్తున్న గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గతంలో ఏదైనా కార్యాలయాల్లో సేవలు పొందాలంటే 21 రోజులు వేచి ఉండాలి. ప్రస్తుతం 7 రోజుల్లో పల్లెవాసులకు సేవలు అదే గ్రామంలోనే అందుతున్నాయి. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామీణ ప్రజల జీవన విధానంలో మార్పులు, స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాలు, సామాజిక భద్రతతో నిండిన గ్రామ పంచాయతీలను ఎంపిక చేసి, ప్రభుత్వం అవార్డులను అందిస్తోంది. సుసిర్థ అభివృద్ధి, సుపరిపాలన, పచ్చదనం, పరిశుభ్రత, ఆరోగ్యకరమైన పరిసరాలు, తాగునీటి వనరులు పుష్కలంగా ఉన్న గ్రామాలు, వనరులను చక్కగా వినియోగించుకున్న గ్రామాలను ఎంపిక చేసింది. పేదరికం లేని మెరుగైన జీవనోపాధి గల పంచాయతీ, పిల్లలతో స్నేహపూర్వక, ఆరోగ్యకరమైన, మహిళా స్నేహపూర్వక పంచాయతీ అంశాల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న గ్రామ పంచాయతీలకు ఇటీవల జెడ్పీ కార్యాలయ సమావేశ మందిరంలో అవార్డును అందించారు. జిల్లా స్థాయిలో 31 వీటితో పాటు మండలానికి 1, 2, 3 స్థానాల చొప్పున 27 అవార్డులు అందించారు. ఆ లెక్కన జిల్లాలోని 31 మండలాలకు 837 అవార్డులను అందించారు.

**అవార్డులు అందుకున్న వారి వివరాలు**

| విభాగం | పంచాయతీ, మండలం | సర్పంచ్ |
|---|---|---|
| బీఎస్‌ఆర్‌పేట | చైల్డ్ ఫ్రెండ్లీ, చిత్తూరు | త్యాగరాజులు |
| నంగమంగళం | సెల్ఫ్ సఫిషియంట్, గుడిపాల | జయకోడి |
| డీఎం పురం | హెల్దీ, కార్వేటినగరం | ఇంజం తులసియాదవ్ |
| కొత్తపల్లెమిట్ట | హెల్దీ, ఎస్‌ఆర్‌పురం | డిల్లయ్య |
| ఎస్‌కేఆర్‌పురం | వాటర్ సఫిషియంట్,పాలసముద్రం | మహేష్‌బాబు |
| పెద్దకాలువ | ఉమెన్ ఫ్రెండ్లీ, జీడీనెల్లూరు | ఏకాంబరం |
| చిన్నకలికిరి | వాటర్ సఫిషియంట్, పెనుమూరు | తంగవేలు |
| కొమ్మరగుంట | ఉమెన్ ఫ్రెండ్లీ, వెదురుకుప్పం | ద్రాక్షాయణి |
| సొడిగానిపల్లె | చైల్డ్ ఫ్రెండ్లీ, గుడుపల్లె | సుశీల |
| కెనుమాకులపల్లె | ఉమెన్ ఫ్రెండ్లీ, శాంతిపురం | జయరాం |
| గొరివిమాకులపల్లె | సోషల్ సెక్యూర్డ్, రామకుప్పం | వాణిఅశోక్ |
| బ్రహ్మదేవరచెరువు | హెల్దీ, కుప్పం | రాజేంద్రన్ |
| నింద్ర | గుడ్ గవర్నెన్స్, నింద్ర | వసంత |
| కళియంబాకం | ఉమెన్ ఫ్రెండ్లీ, విజయపురం | విద్య |
| బుగ్గ అగ్రహారం | సోషల్ సెక్యూర్డ్, నగరి | రవికుమార్ |
| గంగవరం | సోషల్ సెక్యూర్డ్, గంగవరం | చంద్రమ్మ |
| చప్పిడిపల్లె | ఉమెన్ ఫ్రెండ్లీ, బైరెడ్డిపల్లె | విజయ |
| వి.కోట | క్లీన్ అండ్ గ్రీన్, వి.కోట | లక్ష్మి |
| రాయల్‌పేట | క్లీన్ అండ్ గ్రీన్, పెద్దపంజాణి | అరుణ |
| సముద్రపల్లె | హెల్దీ, పలమనేరు | తిరుమలేష్ |
| ఎర్రతివారిపల్లె | పావర్టీ ఫ్రీ అండ్ ఎన్‌హాండ్స్ లైవ్‌హుడ్, సదుం | కళావతి |
| ఎతూరు | పావర్టీ ఫ్రీ అండ్ ఎన్‌హాండ్స్ లైవ్ హుడ్, పుంగనూరు | జయప్రద |
| కామిరెడ్డిగారిపల్లె | చైల్డ్ ఫ్రెండ్లీ, సోమల | శ్రీదేవి |
| కల్లూరు | క్లీన్ అండ్ గ్రీన్, పులిచెర్ల | షాకూరు |
| దిగువపల్లె | సెల్ఫ్ సఫిషియంట్, చౌడేపల్లె | సోనీ |
| రొంపిచెర్ల | గుడ్ గవర్నెన్స్, రొంపిచెర్ల | ఇబ్రహీంఖాన్ |
| తలుపులేనివారిపల్లె | సెల్ఫ్ సఫిషియంట్, పూతలపట్టు | రాధాకృష్ణనాయుడు |
| పాలకల | సోషల్ సెక్యూర్డ్, ఐరాల | వసంత |
| బంగారుపాళ్యం | గుడ్‌గవర్నెన్స్, బంగారుపాళ్యం | ఉమాదేవి |
| అరగొండ | చైల్డ్ ఫ్రెండ్లీ, తవణంపల్లె | మల్లుదొరై |
| వరదరాజుపల్లె | గుడ్‌గవర్నెన్స్, యాదమరి | పుష్పావతి |

**గ్రామ స్థాయిలో అభివృద్ధి**



గ్రామ స్థాయిలో అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి, వ్యవసాయ, ఆరోగ్యం, రహదారులు ఇలా సర్పంచ్, సచివాలయ, పంచాయతీ ఉద్యోగులు, సిబ్బంది సహకారంతో అభివృద్ధి జరుగుతోంది.

\- శ్రీనివాసులు, జెడ్పీ చైర్మన్

**విప్లవాత్మక మార్పు**



సచివాలయాల విధానం విప్లవాత్మకమైన మార్పు. ప్రతి 50 నివాసాలకు ఒక వలంటీర్‌ను నియమించారు. వీటితో పాటు 2–3 వేలలోపు జనాభా ఉన్న వారు స్థానికంగా సేవలు పొందుతున్నారు. గతంలో కంటే సేవలు తక్కువ సమయంలో అందుతున్నాయి.

\- ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీ సీఈఓ

**ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి**



ప్రజారోగ్యం, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, పచ్చదనానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. చెత్త నుంచి సంపదతో దాదాపు లక్ష రూపాయల ఆదాయాన్ని సమకూర్చుకున్నాం. జిల్లా స్థాయిలో పరిశుభ్రమైన, హరిత గ్రామ పంచాయతీ అవార్డు బాధ్యతను పెంచింది.

\- అరుణ, సర్పంచ్, రాయలపేట

**పల్లె ముంగిటకు ప్రజాసేవ**



రాష్ట్ర ప్రభుత్వం పల్లె ముంగిటకు ప్రజా సేవను తీసుకొచ్చింది. సచివాలయాలను ఏర్పాటు చేసి సేవలను సులభతరం చేయడంతో పారదర్శకతను అవలంభిస్తోంది. మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇస్తున్నా. అవార్డుతో సర్పంచ్‌లు ఉత్సాహంగా పనిచేస్తారు.

\- త్యాగరాజులు, సర్పంచ్, బీఎస్‌ఆర్‌పేట





బంగారం :
24 క్యారెట్లు 10 గ్రాములు రూ.61,200
22 క్యారెట్లు ఒక గ్రాము రూ.5,400
వెండి:
హోల్‌సేల్ ధర (కిలో) రూ.78,000
రిటైల్ వెండి గ్రాము రూ.81

### కురబ సంఘ జిల్లా అధ్యక్షుడిగా నాగభూషణం



నాగభూషణంకు నియామకపు పత్రం అందిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులు

పుంగనూరు: కురబ సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షుడుగా మార్లపల్లెకు చెందిన నాగభూషణంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు జబ్బాల శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం సాయంత్రం పట్టణంలో కురబల సంఘ సమావేశాన్ని నిర్వహించారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వి.కోటకు చెందిన బలరాం, ఉపాధ్యక్షులుగా శాంతిపురానికి చెందిన సుబ్రమణ్యం, వి.కోటకు చెందిన గోవిందప్పను ఎన్నుకున్నారు. మహిళా అధ్యక్షురాలుగా పుంగనూరుకు చెందిన ఆర్.లతను, యువత అధ్యక్షులుగా ఎం.రెడ్డి, పులిచెర్ల సుధాకర్‌ను, యువత ఉపాధ్యక్షులుగా రామకుప్పంకు చెందిన ఆర్.గంగాధర్‌ను ఎన్నుకున్నారు.

**పుంగనూరు..**

పుంగనూరు నియోజకవర్గ అధ్యక్షుడుగా రొంపిచెర్లకు చెందిన వెంకట్రమణను, ప్రధాన కార్యదర్శిగా పులిచెర్లకు చెందిన కోదండయ్యను, యువత అధ్యక్షుడిగా పుంగనూరుకు చెందిన దినకర్, పట్టణ అధ్యక్షుడిగా పుంగనూరు విజయకుమార్‌ను ఎన్నుకున్నారు. పులిచెర్ల మండల అధ్యక్షుడుగా కదిరి నరసింహులును ఎన్నుకున్నారు.

**పలమనేరు నియోజకవర్గం..**

నియోజకవర్గ అధ్యక్షుడిగా వి.కోటకు చెందిన జయరాంగౌడు, ఉపాధ్యక్షుడిగా గంగవరానికి చెందిన వసరాయగౌడు, కోశాధికారిగా బైరెడ్డిపల్లెకు చెందిన చిదంబరం, కార్యదర్శిగా వి.కోటకు చెందిన శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శిగా గంగవరానికి చెందిన రెడ్డెప్పను ఎన్నుకున్నారు.







### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



మృతి చెందిన మురళీకృష్ణ

బంగారుపాళెం: మండలంలోని గుర్రంకొండవాండ్లఊరు వద్ద బంగారుపాళెం–రాగిమాను పెంట రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పిడివికండ్రిగకు చెందిన వ్యక్తి మృతి చెందాడు. హెడ్‌కానిస్టేబుల్ గజేంద్ర కథనం.. నలగాంపల్లె పంచాయతీ పాపుదేశికండ్రిగకు చెందిన ఎస్పీ మురళీకృష్ణ(52) సొంతపని నిమిత్తం తమిళనాడు రాష్ట్రం గుడియాత్తంకు వెళ్లి తిరిగి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. మార్గమధ్యంలో గుర్రంకొండవాండ్ల ఊరు సమీపంలో మలుపు వద్ద ఎదురుగా వస్తున్న టాటాఏస్(పాల వాహనం) ఢీ కొంది. ఈ ప్రమాదంలో మురళీకృష్ణ తలకు బలమైన గాయం తగలడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బంగారుపాళెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇష్టంలేని పెళ్లి చేస్తారేమోనని..!

- క్షణికావేశంలో ఇద్దరు యువతుల ఆత్మహత్యాయత్నం
- వరుసకు ఇద్దరూ అక్కాచెల్లెళ్లే
- ఒకరి మృతి, మరొకరి పరిస్థితి విషమం

నాయుడుపేటటౌన్: తమకు ఇష్టంలేని పెళ్లి చేస్తారేమోనని వరుసకు అక్కాచెల్లెళ్లైన ఇద్దరు యువతులు ఆదివారం కూల్‌డ్రింక్‌లో విషపుగుళికలు కలుపుకుని ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టారు. వీరిలో ఒకరు నాయుడుపేట ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందగా.. మరొకరి పరిస్థితి విషమంగా ఉండడంతో నెల్లూరు వైద్యశాలకు తరలించారు. ఈ ఘటన మండలంలోని తిమ్మాజికండ్రిగ గ్రామంలోని స్వర్ణముఖి నది కాజ్ వద్ద చోటు చేసుకుంది. నాయుడుపేట సీఐ నరసింహరావు తెలిపిన వివరాల మేరకు.. ఓజిలి మండల, కొత్తపేట గ్రామానికి చెందిన ముమ్మడి సుబ్బయ్య, కస్తూరమ్మకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె సుప్రియకు వివాహంకాగా రెండో కుమార్తె రజిత నాయుడుపేట పట్టణంలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతూ... కొత్తపేటలో వలంటీర్‌గా పనిచేస్తోంది. ఇదిలావుండగా.. కొత్తపేట మాజీ సర్పంచ్ బట్టా సురేష్, వీరమ్మ దంపతులకు కుమారుడు పూర్ణచంద్ర, కుమార్తె నీరజ ఉన్నారు. నీరజ బీటెక్ చదివి ఇంట్లోనే ఉంటోంది. రజిత, నీరజ ఇద్దరూ చిన్నమ్మ, పెద్దమ్మ పిల్లలు. వరుసకు అక్కాచెల్లెళ్లు. ఈక్రమంలో కుటుంబ సభ్యులు పెళ్లి చేయాలని వీరికి సంబంధాలు చూస్తున్నారు. తమకు ఇష్టంలేని పెళ్లి చేస్తారేమోనని అక్కాచెల్లెళ్లుక్షణికావేశానికి లోనయ్యారు. ఆదివారం స్కూటీ నేర్చుకుంటామని చెప్పి నాయుడుపేట వైపు వచ్చారు. వారి వెంట విషపు గుళికలు ఉన్న డబ్బాతో పాటు కూల్‌డ్రింక్ తెచ్చుకున్నారు. తిమ్మాజికండ్రిగ గ్రామ సమీపంలో స్వర్ణముఖి నది కాజ్ వే వద్ద ఇద్దరు కూల్‌డ్రింక్‌లో విషపు గుళికలు కలుపుకుని సేవించి కుటుంబ సభ్యులకు ఫోన్‌చేసి సమాచారం అందించారు. కుటుంబ వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అప్పటికే స్వర్ణముఖి కాజ్ వే సమీపంలో అపస్మారకస్థితిలో పడి ఉన్న ఇద్దరు యువతులను నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్సలు అందించారు. చికిత్స పొందుతూ రజిత(21) మృతువాత పడింది. నీరజ పరిస్థితి విషమంగా ఉండడంతో నెల్లూరుకు తరలించారు. రజిత మృతి పట్ల ఓజిలి ఎస్ఐ ఆది లక్ష్మి విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు సేకరించారు.



రజిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఓజిలి ఎస్ ఆదిలక్ష్మి



చికిత్సపొందుతూ మృతి చెందిన ముమ్మడి రజిత



ముమ్మడి రజిత (ఫైల్)



చికిత్స పొందుతన్న బట్టా నీరజ

### వాహనం ఢీకొని దుప్పి మృతి

ఓజిలి: జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో చుక్కల దుప్పి మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది. దాహర్తిని తీర్చుకునేందుకు అటవీప్రాంతం నుంచి ఓజిలి మండల రాజుపాళెం చెరువు వద్దకు దుప్పి వస్తుండగా, వాహనం ఢీకొని వెళ్లిపోయింది. అక్కడికక్కడే మృతి చెందిన దుప్పిని హైవే మొబైల్ పోలీసులు గుర్తించి అటవీ అధికారులకు తెలియజేశారు. దీంతో అటవీ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని దుప్పికి శవ పంచనామా చేసి పూడ్చివేసినట్లు తెలిపారు.



మృతి చెందిన దుప్పిని పరిశీలిస్తున్న అటవీ అధికారి

### కానిస్టేబుల్‌పై దాడి

కోట: మండలంలోని చిట్టేడుకు చెందిన కానిస్టేబుల్ వెంకటేశ్వర్లుపై అదే గ్రామానికి చెందిన కొందరు ఆదివారం దాడికి పాల్పడ్డారు. వెంకటేశ్వర్లు గూడూరు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. చిట్టేడులో మోటార్‌బైక్‌పై వెళ్తుండగా పాత కక్షలను దృష్టిలో పెట్టుకుని అదే గ్రామానికి చెందిన వెంకటేష్, శ్రీనివాసులు దాడి చేసినట్లు బాధితుడు తెలిపాడు. బీరుసీసాతో తలపై కొట్టడంతో తీవ్రగాయమైంది. గాయపడిన వెంకటేశ్వర్లు కోట ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

పరీక్ష కేంద్రంలోకి క్యూలో వెళుతున్న విద్యార్థులు



వేలిముద్రలు, ఫొటోలు తీసుకుంటున్న పర్యవేక్షకులు



### నీట్ ప్రశాంతం

ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్ వైద్య కోర్సుల్లో ప్రవేశాలకు ఆదివారం నిర్వహించిన నీట్ ప్రశాంతంగా ముగిసింది. తిరుపతిలో 9, చిత్తూరులో 3 మొత్తం 12 పరీక్ష కేంద్రాల్లో నీట్ ను ఎన్‌టీఏ ఆఫ్‌లైన్ విధానంలో నిర్వహించింది. ఆయా పరీక్ష కేంద్రాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5.20 గంటల వరకు సీసీ కెమెరాల నిఘాలో పరీక్ష నిర్వహించారు. ఉదయం 11గంటల నుంచే విద్యార్థులు ఆయా పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. వీరిని నిబంధనలకు అనుగుణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించారు. తిరుపతిలోని 9 పరీక్ష కేంద్రాల్లో 5,260మంది విద్యార్థులు పరీక్షకు హాజరవ్వాల్సి ఉండగా వీరిలో 111మంది గైర్హాజరైనట్లు నీట్ కోఆర్డినేటర్ సింధు తెలిపారు. చిత్తూరులో ఏర్పాటు చేసిన 3పరీక్షా కేంద్రాల్లో 912 మందికిగాను 29 మంది గైర్హాజరైనట్లు వివరించారు.

\- చిత్తూరు కలెక్టరేట్/తిరుపతి ఎడ్యుకేషన్



తనిఖీ చేస్తున్న సిబ్బంది



కాలి పట్టీ తీస్తున్న విద్యార్థిని


## సాక్షి క్లాసిఫైడ్స్

Automobiles

**AUTOMOBILES**

**VEHICLE FOR SALE**

■ 10 టైర్స్ టాంకర్ అమ్మబడును. 2004 మోడల్, వెహికల్ నెంబర్ AP 03 V 7866 10 టైర్ టాంకర్ అమ్మబడును. ✆ 87909 69629, 95333 73330. [T-4299]

Education

**DIRECT FINAL YEAR**

■ Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry.9381287629 [T-4226]

**ONE SITTING**

■ Direct 10th, Inter one Sitting, B.A, B.Com, B.Sc, BBA, B.Tech, M.A, M.Com, M.Sc, MBA, MCA, Distance Education, Tirupati, 7416478396, 7416478395. [T-1499]

**PARAMEDICAL**

■ B.Sc Nursing, BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395. [T-1499]

Real Estate

**LEASE**

■ చంద్రగిరి టౌన్ నందు పూర్తి రన్నింగ్ కండీషన్‌లో గల హైడ్రోలిక్ వాటర్ సర్వీస్ గ్యారేజీను బాడుగకు ఇవ్వబడును. ✆ 9394424242, 8074559499. [T-1537]

**PLOTS FOR SALE**

■ తిరుపతి బైపాస్ నుండి 2 K.Mలో దుర్గ సముద్రం వద్ద శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కార్పొరేట్ స్కూల్స్, ఎమరాల్డ్, శ్రీ చైతన్య కాలేజీలు, దివ్య ప్రియ విల్లాస్‌కు సమీపాన 100 Feets తారు రోడ్డుకు దగ్గరగా Land Conversation తో Ready for Registration, 100% వాస్తు ప్లాట్స్ అమ్మక మునకు కలవు. ✆ 7799412641. [T-4238]

■ తిరుపతి అన్నమయ్య సర్కిల్ నుండి నేరుగా రామచంద్రాపురం వెళ్లే బైపాస్ దాట గానే CPR విల్లాస్, ఢిల్లీ పబ్లిక్‌స్కూల్, ఆకార్ట్ స్కూల్, ఎమరాల్డ్ కాలేజీ, శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ, Veritaas సైనిక్ స్కూల్ గల C.రామాపురం వద్ద 100Feets రోడ్డుకు ఆనుకొని అత్యాధునికంగా కన్ స్ట్రక్షన్ జరుగుతున్న Houses ప్రక్కనే నూతన Tuda అప్రూవల్ వచ్చిన లేఅవుట్ నందు ప్లాట్లు అమ్మబడును. ✆ 9642000499. [T-4228]

Services

**TOURS & TRAVELS**

■ రామమూర్తి యాత్ర స్పెషల్, తిరుపతి, వేసవి సెలవులలో మున్నారు, అల్లి(కేరళ), రామేశ్వరం,కన్యాకుమారి(TN) 11 ప్రదేశాలు తిలకించు యాత్ర: 24.05.2023 6 రోజులు రూ.5850. 9441891921, 9396243700. [T-4260]

Wanted

■ మా కంపెనీ నందు కలెక్షన్ చేయుటకు గర్ల్స్ & బాయ్స్ కావలెను, 2 వీలర్ వున్న వారికి ప్రాధాన్యత, అ:10th to డిగ్రీ, జీతం: 16,000 to 32,000+OT. 9618204720. [T-156342]

■ Wanted Drivers- 05, Quali: Any Qualification, Age: 18 to 35 Years, for WBS Pvt Ltd. to work at Tirupati, Contact : 865 595 2236. [T-1391873]

■ Walk-in-Interview @ Finfree, Chittoor 1) Tele Callers 2) System Operators Contact @ Office, Besides Pathi General Stores, SS Peeran St, CTR ✆ 8008142863, 7893778531 [T-4735]

■ DTP Operators (Typing, Pagemaker), Vijayam Publications, 219, 2nd Floor, Opp.S.P.Office, Tirupati, Contact: 83744 12632. [T-1410]

■ VIP's ఇంట్లో పేషెంట్ చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP, Dr., Q: 5th - డిగ్రీ. 10-30 వేల జీతం, లో:రూం ఫ్రీ, Hyd. Ph: 7995365999 [HA-143]

■ Wanted Female Telecallers For Abroad Educational Consultancy, Any Experience 2 years: Sal + Incentives, Near Annamayya Circle, Tirupati. 8106326894 [HA-10755]

■ వైభవ్ గ్రాండ్ రెస్టారెంట్, రేణిగుంట చెక్ పోస్ట్‌దగ్గర అనుభవం గల మేనేజర్, క్యాషియర్, కెప్టెన్, లేడీ వెయిటర్స్ కావలెను. 9440109401, 9177480436. [T-1388]

■ Wanted Marketing Incharges, Class Incharges, Female Tele Callers, Female Hostel Incharges. Salary: 10,000/- to 25,000/-. Qualification: Any Degree, Age: 25 to 45, Job Location: Tirupathi. Master Minds College. Contact: 8978180843, 7036316858 [S-4208]

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341871684 [G-7883]

■ WANTED BANK FIELD Verification Executives. Tirupati Town, Puttur Town, Tirumala, Nagiri Town, Further Details Contact : 72888 03402, 77939 10928. [H4-5598]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి.మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి.96798 38520,90698 38520. [W-11084]

■ రాజ్ రిఫ్రిజిరేషన్స్, DRమహల్ రోడ్, తిరుపతి నందు పనిచేయుటకు బిల్లింగ్ ఆపరేటర్స్, Tally తెలిసిన అకౌంటెంట్స్ కావలెను. వివరాలకు సంప్రదించండి : 98866 72883. [HA-47]

నాలుగులైన్ల ప్రకటనకు రూ. 375/-
అదనపు లైనుకు రూ.: 90/-
Contact
9705444178
9951602970

**గమనిక**

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని విశ్వసించి పరిశీలించని పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.